జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 3-11-2025 పేజీలు : 10

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో విప్ ఆది శ్రీనివాస్

### బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై

# నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా





# సాదాబైనామాలకు మోక్షం

- ధరఖాస్తుల పరిష్కారానికి ఉత్తర్వులు జారీ
- కొత్త ఆశలతో ధరఖాస్తు దారులు

జగిత్యాల, నవంబరు 1:
భూముల క్రయ విక్రయాలకు సంబంధించి సాదాబైనామాల క్రమబద్ధీకరణకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయి. దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రైతుల ఏళ్ల నాటి నిరీక్షణకు తెరపడింది. కాంగ్రెస్ సర్కారు ధరణి స్థానంలో భూ భారతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంతో పాటు రెవెన్యూ చట్టం 2024ను ప్రతిపాదించింది. ఈ చట్టంలో సాదా బైనామాలకు చట్టబద్ధత కల్పించే అంశం చేర్చడంతో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రయోజనం కలగనుంది. జిల్లా వ్యాప్తంగా 35,010 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో అత్యధికంగా మెట్‌పల్లిలో 4,489 దరఖాస్తులు, అత్యల్పంగా జగిత్యాలలో 318 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. గొల్లపల్లిలో 1,000 దరఖాస్తులు, సారంగపూర్ 934, ఇబ్రహీంపట్నం 1,903, బుగ్గారం 984, పెగడపల్లి 1,840, వెల్గటూరు 2,809, మల్లాపూర్ 3,025, కథలాపూర్ 2,757, రాయికల్ 3,104,కొడిమ్యాల 837, జగిత్యాల రూరల్ 1,901, మేడిపల్లి 1,336, బీర్‌పూర్ 1,757, మల్యాల 737, ధర్మపురిలో 2,119 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

# అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ ఘన విజయం



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 2( ప్రజాజ్యోతి)**
కరీంనగర్ సహకారఅర్బన్ బ్యాంకు జరిగిన ఎన్నికలలో కర్ర రాజశేఖర్ ప్యానల్ మెజారిటీ డైరెక్టర్ స్థానాలను దక్కించుకుంది. పోలింగ్ శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరుగగా ఓట్ల లెక్కింపు ఆదివారం వరకు కొనసాగింది. మూడు ప్యానల్ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించగా మాజీ ఛైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానల్ నుండి 9 మంది గెలుపొందారు.. కర్ర రాజశేఖర్ ప్యానల్ కు పార్టీ లకు అతీతంగా మద్దతు లభించడంతో ఆయన ప్యానల్ గెలుపు సులువైనది. గడ్డం విలాస్ రెడ్డి ప్యానల్ నుండి ఒక్కరూకూడా గెలుపొందలేదు. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావుప్యానల్ నుండి ఇద్దరు మాత్రమే గెలుపొందారు.కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు 56 మంది పోటీ పదగా 43 మంది 9 జనరల్ స్థానాలకు, ఐదుగురు రెండు మహిళా స్థానాలకు, ఒక ఎస్సీ, ఎస్టీ స్థానానికి 8 మంది పోటీ పడ్డారు. కర్ర రాజశేఖర్ ప్యానల్లో డైరెక్టర్లుగా టి.వీరారెడ్డి, బాశెట్టి కిషన్ దేశ వేదం, బండ ప్రశాంత్ దీపక్, బొమ్మరాతి సాయికృష్ణ, సరిల్ల రతన్ రాజు, ముద్దసాని శ్వేత, వరాల జ్యోతిలు విజయసాదించారు. వెలిచాల రాజేందర్రావు నిర్మల భరోసా ప్యానల్ అనురాసు కుమార్, ఉయ్యాల ఆనందంలు విజయం సాదించారు. వీరితో పాటు ప్యానల్ కు సంబందం లేకుండా కన్న సాయి గెలిచారు. సోమవారం సమావేశం నిర్వహించి చైర్మన్ ను ఎన్నుకుంటారు. రాజశేఖర్ చైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది.

**గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు- కర్ర రాజశేఖర్**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో మా ప్యానెల్ కు మద్దతు తెలిపిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , కేంద్ర మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బ్యాంకు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరి సహకారంతో బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు.తమ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానల్ దే

**గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేశాం -కర్ర రాజశేఖర్ బీఆర్ఎస్ బిజెపితో ఆపవిత్ర పొత్తు**

**కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం కు ఫిర్యాదు చేస్తాం - వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)**
అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానెల్ దేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ పానెల్ బీఆర్ఎస్ బిజెపితో ఆపవిత్ర పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కొద్ది ఓట్ల తేడాతోనే తమ ప్యానల్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. అనైతిక చర్యలతోనే కర్ర రాజశేఖర్ ప్యానల్ గెలుపొందిందని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచిన డైరెక్టర్లు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన అర్బన్ బ్యాంక్ మెంబర్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్యానెల్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని పేర్కొన్నారు. మా ప్యానల్ అభ్యర్థి లక్ష్మణరాజు తొమ్మిది ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. బ్యాంక్ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపామని చెప్పారు. అర్బన్ బ్యాంకు మెంబర్లకు సంబంధించి కేవైసీ లు కూడా చేయలేని స్థితిలో అర్బన్ బ్యాంకు వ్యవహారం ఉందన్నారు. అందరు మెంబర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్లు సైతం బ్యాంకులో అందుబాటులో లేవని ఇది బ్యాంకు పరిస్థితి అని పేర్కొన్నారు.ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ మధ్య ఉన్న మ్యాచ్ ఫిక్సింగ్ ను కరీంనగర్ ప్రజల ముందు బహిర్గతం చేశామని పేర్కొన్నారు. తమ ప్యానల్ నుంచి ఇద్దరు ఘనవిజయం సాధించారని, మరో ఇద్దరు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు.ఈసారి మూడు బ్యాలెట్లు ఇవ్వడం వల్ల ్యాంకు ఓటర్లలో కొంత గందరగోళం ఏర్పడిందన్నారు. తక్కువగా సమయభం ఉండడం వల్ల ఈ విధానంపై తగిన అవగాహన కల్పించలేకపోయామని తెలిపారు. 850 ఓట్లు ఎస్సీ అభ్యర్థి బ్యాలెట్లో చేల్లని ఓట్లు పడ్డాయని, మా ప్యానల్ కు చెందిన వారికి 250 కంటే ఎక్కువ ఓట్లు చెల్లనివి పడ్డాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రెట్టింపైన ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.ఈ సందర్భంగా ప్యానెల్ నుంచి గెలిచిన డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమారుకు శాలువాలు కప్పి వెలిచాల రాజేందర్రావు ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో నూతన అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమార్ కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్, తాండ్ర శంకర్, ఎం ఏ కరీం, కాసరపు కిరణ్, గండి గణేష్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడీ గో బ్యాక్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా 'సన్నీ'



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),నవంబర్ 02:**
మార్వాడీ గో బ్యాక్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దపల్లికి చెందిన బొంకూరి సురేందర్ సన్నీ నియమితుల య్యారు.ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సురేందర్ సన్నీ,గుజరాత్,రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీల కారణంగా స్థానికుల వ్యాపార,ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోవడానికి మార్వాడీలే కారణమని ఆయన పేర్కొన్నారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని, స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి అండగా ఉంటామని సన్నీ భరోసా ఇచ్చారు.తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన పిడమర్తి రవికి సురేందర్ సన్నీ కృతజ్ఞతలు తెలిపారు.

# గుంతల రోడ్డు మరమ్మతులు చేసిన మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్

**ధన్యవాదాలు తెలిపిన ఇల్లందకుంట మండల ప్రజలు**





**ఇల్లందకుంట, నవంబర్02( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో పరకాల వెళ్లే ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి నాలుగేండ్ల నుండి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.. ఇదే విషయాన్ని ఇల్లందకుంటకు చెందిన ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ కందల కొమురెల్లి, సిరిసేడు కి చెందిన కొక్కుల దేవేందర్ సమస్యను చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన జమ్మికుంట ఉమ్మడి మండల్ మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. సమస్యను తెలిపిన వెంటనే సుమారు 15 వేల విలువ చేసే రెండు టిప్పర్ల ద్వారా సిమెంట్, సుర కంకరతో తాత్కాలికంగా మరమ్మతులు చేపించినట్లు కందాల కొమురెల్లి కొక్కుల దేవేందర్ తెలిపారు.. ద్విచక్ర వాహనదారులు ప్రతి రోజు వారి కుటుంబ సభ్యులతో ప్రమాదాల బారిన పడుతున్నట్లు సమాచారం అందించగానే స్పందించిన మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ కి మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో ప్రభుత్వము అధికారులు శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని డిమాండ్ చేశారు.

# బొప్పాపూర్‌లో శివ కేశవ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు శివకేశవ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతము ఘనంగా నిర్వహించారు .పండితులు విశ్వనాథ శర్మ, శ్రీనివాస్ శర్మ ,శీను పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కేశవ ఆలయ భక్త బృందము పాల్గొన్నారు.

# కారు ఢీ కొట్టి. యువకుడి మృతి

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 2(ప్రజా జ్యోతి)**



కారు ఢీ కొట్టి. యువకుడు మృతి చెందిన సంఘటన. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామంలో. ఆదివారం రోజున జరిగింది. పోలీసులు. గ్రామస్తులు తెలిపిన. వివరాల పతనం ప్రకారం. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మీర్జంపేట్ గ్రామానికి చెందిన. రామంచ సురేందర్. 45 సంవత్సరాల యువకుడు. నడుచుకుంటూ వెళ్తుండగా. ఎండి షబ్బీర్. అనే కారు డ్రైవరు. కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ. యువకుడికి ఢీకొట్టాడు. దీనితో. తలకు కాళ్లకు పలుచోట్ల గాయాలయ్యాయి. గాయాల పాలైన ఆయనను. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం. వరంగల్లులో గల ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ. పరిస్థితి విషమించి. ఆదివారం రోజున మృతి చెందాడు. సిరికొండ శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. పోలీసులు తెలిపారు.

# జిల్లాస్థాయి ఫుట్ బాల్‌కు అఖిలేష్ ఎంపిక



**కరీంనగర్ టౌన్, నవంబర్ 2( ప్రజా జ్యోతి)** కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో చదువుతున్న గాంధ్ల అఖిలేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ గేమ్ సెలక్షన్లో ఎంపికయ్యారు. ఫుట్ బాల్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సెలెక్ట్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సెలక్షన్ లో ఫుట్ బాల్ ఆడారు. ఎవరైతే చాకచక్యంగా గోల్ చేసి ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేశారు. అందులో భాగంగానే అఖిలేష్ ను సెలెక్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తర్వాత జోనల్ లెవెల్ సెలక్షన్స్ ఉంటాయని అక్కడ ఎవరైతే ప్రతిభను కనబరుస్తారో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు చెప్పారు. సెలెక్ట్ అయిన ప్లేయర్స్ ని ఫెడరేషన్ సభ్యులు అభినందించారు.

## తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైనా మ్యాకల తిరుపతికి ఆర్ఎంపీల సన్మాన సత్కారం



**గంగాధర నవంబర్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండికి చెందిన మ్యాకల తిరుపతి నియమితులవ్వగా. గంగాధర మండల గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు సమావేశమై, వారి ఆధ్వర్యంలో మ్యకల తిరుపతిని ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు మాట్లాడుతూ...ఆర్ఎంపీ తిరుపతి తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి సంపత్, ప్రధాన కార్యదర్శి సుంకనపల్లి రమేష్, కోశాధికారి కామ శ్రీధర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో యువకులు గుంతలు పూడ్చివేత

### వెంకటాపురం గ్రామస్తుల అభినందన



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 2( ప్రజా జ్యోతి)** ఎల్లారె డ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన యువకులు కామారెడ్డి సిరిసిల్ల హైవే రోడ్డు పైన గుంతలు పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు యువకులు ముందుకు వచ్చి మట్టిని గుంతల రోడ్డుపై పోసి నివారణ చర్యలు చేపట్టారు. శ్రమదాన కార్యక్రమంలో మేడిశెట్టి మల్లేశం శ్రీనివాస్ మేడిశెట్టి విగ్నేష్ పాల్గొన్నారు పలువురు గ్రామస్తులు వారిని అభినందించారు

## నేడు వేణుగోపాల స్వామి కళ్యాణం ఉత్సవం



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 2 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణ సందర్భంగా ఎల్లారెడ్డిపేట అంగడి బజార్లో వేణుగోపాలస్వామి గుడిలో సోమవారం 11 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు స్వామివారిని ఆలయంలో ఎద్ద అంగడి వరకు చప్పుడు వాయిద్యాలతో ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించి కళ్యాణ వేదిక వద్దకు వేదం మంత్రాలు వాయిద్యాలతో స్వామివారి తీసుకువచ్చి వేదమూర్తులను బ్రాహ్మణుల చే కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. కళ్యాణ వేడుకలను తిలకించడానికి వివిధ మండలాలు పొరుగు జిల్లా నుంచి కరీంనగర్, కామారెడ్డి ,సిరిసిల్ల, ప్రాంతాల నుంచి కళ్యాణానికి హాజరవుతారు అనేకమంది భక్తులు వస్తారని వారికోసం అశ్విని హాస్పిటల్ సత్యనారాయణ స్వామి అభినయ్ వారిచే అన్న వితరణ కూడా ఉంటుందని తెలిపారు.

## లక్కేపూర్ యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ నియామకం

### అధ్యక్షుడు గా పండుగ సన్నీ



**మంథని, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):** మంథని మండలం లక్కేపూర్ యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక జరగగా అధ్యక్షుని గా పండుగ సన్నీ ఎన్నికైనారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ సూచన మేరకు మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుని గా పండుగ సన్నీ తో పాటు ఉపాధ్యక్షుని గా ఫహీమ్, ప్రధాన కార్యదర్శి గా మారుగోని సాయి, కార్యదర్శి గా బడికెల రాహుల్, కోశాధికారి గా ఇమ్రాన్, అధికార ప్రతినిధి గా నాంపెల్లి అజయ్, ప్రచార కమిటీ కన్వీనర్ గా మంథని సందీప్, కార్యవర్గ సభ్యులుగా అరెల్లి శ్రీధర్, మెరుగు హరీష్, దూడపాక రవి, బూడిద సాయి, దాసరి లోకేష్, దూడపాక శ్రీకాంత్, బూడిద సుమంత్, బడికెల అరుణ్, ఆకాష్, దూడపాక అరుణ్‌ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి ఉత్సాహంగా పని చేస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుల్ల పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇప్పటివరకు అక్కేపెల్లి, పుట్టపాక, దుబ్బాపల్లి, బెస్తపల్లి, చిల్లపల్లి, సిరిపురం, గద్దలపలి, లక్కేపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను పూర్తి చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మంథని మండలంలోని అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ డివిజన్ అధ్యక్షుడు కేక్కర్ల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇసంపల్లి శ్రీనివాస్, ఎస్ సి సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, సీనియర్ నాయుకులు కూర కోటేష్, ఎస్ సి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అరెల్ల శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, మైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సల్మాన్,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంథని కుమార్, ఎరుకల ఎల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూర కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల బందుకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి.**

**ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ**



**కరీంనగర్ టౌన్ నవంబర్ 2 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న నిరవధిక బంద్ కి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లితండ్రులు రోడ్డెక్కి నిరసనలు చేస్తున్న ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుంది. తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా కనీసం 900 కోట్లు అయినా విడుదల చేయాలి. ఈ బకాయిలు ఉన్నాయనే పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. సర్టిఫికెట్స్ అడిగితే ముందు విద్యార్థులు చెల్లిస్తేనే ఇస్తామని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలి. వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.భుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు కూడా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో ముందుగానే ఫీజులు కట్టాలని తీవ్ర ఒత్తిడి తెచ్చి, ప్రభుత్వ విద్యాసంస్థలలో కూడా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డి బి టి) పేరుతో విద్యార్థుల అకౌంట్ లలో నిధులు వేస్తున్నారు. వాటిని చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు. అందుకే ప్రభుత్వం ఫీజులపై స్పష్టంగా నిర్ణయించి పాత బకాయిలు విడుదల చేయాలి. ఈ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వం పాల్గొంటుందని తెలియజేశారు. స్కాలర్ షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు రాజ్యాంగం కల్పించిన హక్కు" వాటిని సాధించుకునేందుకు జిల్లాలలో జరిగి కార్యాచరణలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.గత ప్రభుత్వం హయాంలో 8,158 పెండింగ్ లో నిధులు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తున్న పెండింగ్ నిధులు విడుదల చేయలేదు. మొత్తం 10 వేల 300 కోట్ల నిధులు బకాయిలు కు పేరుకుని పోయాయి. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ అంశం పై కనీసం పట్టించుకోవటం లేదు. కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. 14 లక్షల ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాల, మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే చర్యలు మానుకోవాలి.కేవలం ఫీజులు మాత్రమే కాకుండా బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్ ఛార్జీలు బకాయిలు, కాస్మోటిక్ చార్జీలు బకాయిలు, గురుకులాలకు కాంట్రాక్టు పద్ధతిలో ప్రొవిజనల్స్ అందించే వారికి బకాయిలు విద్యారంగం మొత్తం అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలి. యూనివర్సిటీల హాస్టల్స్ బకాయిలు కూడా విడుదల చేయలేదు. ఉస్మానియాకు ఇస్తానన్న 1000 కోట్లు ఇవ్వలేదు. తక్షణమే విద్యారంగానికి సంబంధించిన అన్ని బకాయిలు విడుదల చేయాలని, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెనుకాడేది లేదు

## ఈ నెల 6నుంచి ఆందోళనలు - ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




**గోదావరిఖని , నవంబర్ 2(ప్రజా జ్యోతి)**

సింగరేణి కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలలో యాజమాన్యంఅంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు వెనుకాడేది లేదని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తేల్చి చెప్పారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని,రాజకీయ జోక్యం తోనే కార్మికులకుసంబంధించిన ప్రకటనలు చేసేవారని గుర్తు చేశారు.2023లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యూనియన్ పెట్టిన కార్మికుల సమస్యల్లో కొన్ని పరిష్కరించినప్పటికి అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు.కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు.కోల్ ఇండియా మాదిరిగానే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తే యాజమాన్యం లాభాల్లో వాటా కోల్ ఇండియా లో లేదు ఇక్కడ ఇస్తున్నామని ఇవ్వకుండా దాటవేత ధోరణిని అవలంబిస్తుందని,వెంటనే అలవెన్సులపై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 9నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని,వెంటనే యాజమాన్యం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని,మెడికల్ ఫిట్ ఐన దాదాపు 300 పై చిలుకు డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు ఏండ్లు గడిచినప్పటికీ ఇవ్వలేదని,ఇవ్వాలని అడుగితే రాష్ట్ర ప్రభుత్వం తో ఇప్పిస్తామని అంటూ నాన్చివేత ధోరణి అవలంబిస్తుందని,వెంటనే వారికి నియామక పత్రాలు ఇవ్వాలని,కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వికె కోల్ మైన్,జేకే ఎక్స్‌టెన్షన్ ఓసి లను పర్మనెంట్ ఉద్యోగులతోనే నడపాలని, మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సాను కూలంగా పరిష్కరించి విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలని,సింగరేణిలో డిస్మిస్ ఐన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలని,డిసిప్లినరీ చర్యల కోసం 150మస్టర్లు చేయాలనే సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని,ఈనెల 6న అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో వినతి పత్రాలు ఇవ్వడం,నిరసన,ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా యాజ మాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక సంఘా లను కలుపుకొని సమ్మె కు వెనకాడ ఏదీ లేదని స్పష్టం చేశారు.ఈ నెల 6,8న జరిగే ధర్నా,నిరసనలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాశ్,మడ్డి ఎల్లా గౌడ్,వై.వి.రావు,జీగురు రవిందర్, రంగు శ్రీను,సంకె అశోక్,మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య కారంపూరి వెంకన్న,ఏ.రవికుమార్,గొడిశల నరేశ్, అటికేటి రాజు,బి శ్రీరాములు, కొప్పుల లింగయ్య,కొరిమి శ్రావణ్ కుమార్, పెరుమాండ్ల రమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బస్సు బైక్ డి

## ధూమాల వ్యక్తి దుర్మరణం

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 2 (ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపంలో ఆర్టీసీ బస్సు బైకు ఢీ కొట్టి దుమల గ్రామానికి చెందిన జూలపల్లి అంజయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. నిజామాబాద్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు బైక్పై వెళ్తున్న అంజయ్య 38 ను ఢీకొట్టడంతో మరణించాడు సంఘటనా స్థలాన్ని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి పరిశీలించి శవం పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్నారి ని ఆశీర్వదించిన ఇల్లందకుంట దేవాలయ చైర్మన్



**ఇల్లందకుంట, నవంబర్02 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మూడేత్తుల మల్లేష్ మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 2:**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2025 నుండి 01-12-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎం ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు




**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2025 నుండి 01-12-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ)నుండి (ఎఫ్) %డ% 22 (2) (ఎ) %డ% ( బి), %డ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ %×ఴ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-11-2025 ఉదయం 6:00 నుండి 01-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తిమ్మాపూర్ నవంబర్ 2 ( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 సంవత్సరం పదవతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా 38 సంవత్సరాల తరువాత కలుసుకున్న ఉపాధ్యాయులను అలాగే స్నేహితులను కలుసుకొని వారి పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం దహనం



**తంగళ్ళపల్లి నవంబర్ 2:(ప్రజా జ్యోతి)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాకిస్తాన్ నుద్దేశించి భారత ఆర్మీపైచేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు వేన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత ఆర్మీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల ఆంజనేయులు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, జిందం నరేష్, గ్రామాల బూత్ అధ్యక్షులు భాస్కర్, సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి
## సామాజికవేత్త సింగం ప్రసాద్



**కొనరావుపేట: నవంబర్.3(ప్రజా జ్యోతి)**
యువత అన్ని రంగాల్లో ముందుండాలని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.యువత మాదకద్రవ్యాలు మరియు మద్యం వంటి చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారని సమాజం అభివృద్ధి చెందాలంటే యువత సక్రమ దిశలో ముందుకు సాగాలని. విద్య,వ్యాపారం, క్రీడల వంటి రంగాల్లో దృష్టి పెట్టి, స్పష్టమైన లక్ష్యాలతో కృషి చేస్తే మాత్రమే విజయాన్ని సాధించగలరని ప్రతి యువకుడు మంచి ఆలోచనలతో, ప్రణాళికాబద్ధంగా జీవనం కొనసాగించి కుటుంబం, గ్రామం, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

# మానకొండూర్ లో బిజెపి నాయకులనిరసన



**మానకొండూర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**
జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాకిస్థాన్ పై భారత సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ని అవమానపరిచేలా, సైన్యం యొక్క ధైర్య సాహసాల్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మానకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికులు ప్రాణాలకు తెగించి శత్రుదేశం పై చేసే యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాడు రాహుల్ గాంధీ ,నేడు రేవంత్ రెడ్డి అందరూ కూడా దేశ సైనికుల్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ దేశం ముఖ్యం కాదు, కేవలం ఓట్లు సీట్లు మాత్రమే ముఖ్యం అని మరొకసారి ఋజువైందన్నారు. సైనికుల ఆత్మ త్యాగాల్ని అవమానపరుస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసులకు బిజెపి కార్యకర్తలకు తోపులాట జరిగింది. రాష్ట్ర పోలీసులు కూడా దేశద్రోహులకి మద్దతుగా పలికినట్లు పోలీసు చర్యలను బట్టి అర్థమైందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ కానీ టిఆర్ఎస్ పార్టీ కానీ దహనం చేసినప్పుడు పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. కానీ బిజెపి శాంతి యుతంగా చేసే నిరసనను అడ్డుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకటై డ్రామాలు చేస్తున్నాయని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తమ తెలివితో ఓటు హక్కును వినియోగించుకోవాలని విన్నవించారు. ఇటువంటి దేశద్రోహుల నాయకుల పార్టీలకు ఓట్లు వేయొద్దని, ధర్మం కోసం దేశం కోసం పనిచేసే వ్యక్తులకే ఓటు వేయాలని కోరారు. మళ్లీ ఇటువంటి వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి కానీ కాంగ్రెస్ నాయకులు గానీ చేస్తే ఊరుకునేది లేదని సీఎం ఆఫీస్ ని ముట్టడించడానికి అయినా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్షణాచారి ,జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, నాయకులు సొన్నాకుల శ్రీనివాస్,కత్తి ప్రభాకర్ గౌడ్ , మార్కొండ రమేష్ పటేల్, అడప రవి, గాడిచర్ల భూమయ్య, మర్రి అంజి ,చొప్పరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మైసమ్మ మాత వార్షికోత్సవం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 2 (ప్రజా జ్యోతి )**
సిరిసిల్ల పట్టణ పాత బస్టాండ్ పరిసరాల్లో వెలసి ఉన్న శ్రీ మైసమ్మ మాత దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారుతెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించగా, భక్తులు అమ్మవారి దర్శనం తీసుకుని, అలంకరణలు, పూల హారాలు, నైవేద్యాలు, వివిధ కానుకలను సమర్పించారు.ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా విశిష్టంగా జరిపారుఈ కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీ దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ మైసమ్మ తల్లి కృపతో సిరిసిల్ల పట్టణం ఎల్లప్పుడూ శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను. మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవం కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి భక్తుని హృదయంలో ఉన్న భక్తి, సేవాభావం మరియు సామాజిక బాధ్యతలు ఒకే వేదికపై కలిసే పవిత్ర సమయం.ఇలాంటి కార్యక్రమాలు మన పూర్వీకులు పోషించిన సంస్కృతి, సంప్రదాయాల్ని నేటి తరం హృదయాలలో నాటుతాయి. ప్రత్యేకించి అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు 'మానవ సేవే మాధవ సేవ' అనే భావాన్ని మరింత బలపరుస్తాయి.



ఇందులో పాల్గొన్న ప్రతిఒక్కరి సేవాభావం నిజంగా ప్రశంసనీయం.మన సమాజంలో భక్తి ఉన్న చోట ఐక్యత ఉంటుంది. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి ఉంటుంది. ఈ ఆలయ కార్యక్రమం ఆ రెండు విలువలకు ప్రతీకగా నిలిచింది. ఈ పుణ్యకార్యాన్ని విజయవంతంగా నిర్వహించిన కృతజ్ఞతలు దేవాలయ కమిటీ సభ్యులకు, సేవాదారులకు, కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎర్రవెల్లి దేవేందర్ రావు దంపతులు వడ్లకొండ దేవదాస్ వడ్నాల శేఖర్ బాబు వడ్లకొండ వెంకట సాయి వెలిశాల అభినవ్ బుర్ర శ్రీధర్ తదితరులుతదితరులు పాల్గొన్నారు మరియు భక్తులు పాల్గొన్నారు

# సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**ధర్మారం నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో జనవరి 2026లో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని సమ్మక్క సారలమ్మల గద్దెల సమీపంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ కులాలకు చెందిన ముఖ్య నాయకులు ప్రత్యేక సమావేశమైరానున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కట్ల లచ్చయ్య,అధ్యక్షులుగా ఏదుల్ల మల్ల య్య, ఉపాధ్యాక్షులుగా సత్తారపు నరసయ్య,భూక్య చందా నాయక్,ప్రధాన కార్యదర్శిగా కాంపల్లి తిరుపతి,సంయుక్త కార్యదర్శిగా లింగంపల్లి నరసయ్య,ముత్యాల లక్ష్మి నరసయ్య,మల్యాల రవి, కోశాధికారిగా కుంటాల నరసయ్య,ప్రచారకార్యదర్శులుగా భూక్య హరిలాల్ నాయక్ ,సత్తారపు రాజేశం, స్వర్గం రాములు లను ఎన్నుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ..జనవరి 2026 లో నిర్వహించే సమ్మక్క సారలమ్మల జాతర ఉత్సవాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు కు కృషి చేస్తామని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఘనంగా కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి కుమార్తె వివాహ మహోత్సవం

## హాజరైన విశిష్ట అతిథులు - ఆశీస్సులు - శుభాకాంక్షలు



**వేములవాడ, నవంబర్ 02 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి - సరిత దంపతుల మూడవ కుమార్తె సౌభాగ్యలక్ష్మి - పవన్‌ల వివాహ మహోత్సవం ఆదివారం వేములవాడ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతారెడ్డి, జానకిరెడ్డి, వేములవాడ జేఏసీ నాయకుడు బొజ్జ కనకయ్య, నేరెళ్ల తిరుమల గౌడ్, ఉద్యమ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య (రాజన్న సిరిసిల్ల), కనకం కుమారస్వామి (కరీంనగర్), శ్రీనివాస్ (రాజన్న సిరిసిల్ల), డాక్టర్ ఆడెపు చెందు, కనపర్తి హనుమాన్లు, మొగులోజీ లక్ష్మీరాజం, డోంగరి లక్ష్మీరాజం, గుమ్మడి రాజేశం, చిలుముల రమేష్ తదితరులు ఉన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వ్యాపార సంఘ సభ్యులు, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన కళాకారుల బృందాలు, బంధువులు, మిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన విశిష్ట అతిథులు, కళాకారులు, బంధువులు, మిత్రులకు యెల్ల పోశెట్టి - సరిత దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన విశ్రాంత ఉద్యోగులు

## 10వేల నగదు 25 కేజీల బియ్యం వితరణ

**మ్మికుంట, నవంబర్ 2 (ప్రజాజ్యోతి) :**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంజాల మల్లయ్య విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఇటీవల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తన సహచర ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఆదివారం మల్లయ్య నివాసానికి వెళ్లి 10 వేల రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరకొర జీతాలతో బతుకు బండిని నడిపిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ తమతో పాటు 30 సంవత్సరాలు ఆర్టీసీ డ్రైవర్ గా సేవలు అందించి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మల్లయ్య కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వారికి తోచినంత సహాయంగా 10000 రూపాయల నగదు తో పాటు 25 కేజీల బియ్యాన్ని వారికి



అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ మార్త రవీందర్, సెక్రెటరీ పి ఎల్ రావు, గోలి ఉపేందర్, ముంజాల రాజేశం ఆధ్వర్యంలో విశ్రాంత కార్మికులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

# బొట్లవనపర్తిలో ప్రారంభానికి నోచుకోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం



**ధర్మారం, నవంబర్ 2(ప్రజా జ్యోతి న్యూస్)**
ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పార్టీ నాయకుడి జోక్యంతో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం ఆగిపోయింది. రాజకీయ గ్రహణంతో కొనుగోలు కేంద్రం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నంది మేడారం సింగిల్ విండో పరిధిలోని నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం దొంగతుర్తి, రామయ్యపల్లి, ఖానంపల్లి ,నరసింహులపల్లి, బుచ్చయ్యపల్లి గ్రామాలలో నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ధర్మారం చైర్మన్ రూప్ల నాయక్ కలిసి ఆదివారం ఆయా గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. షెడ్యూల్లో లేని ఖిలావనపర్తి గ్రామంలో కూడా కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. బుచ్చయ్య పల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తర్వాత బొట్లవనపర్తి లో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయాల్సి ఉండగా ఓ పార్టీ నాయకుడు ఒకరు షెడ్యూల్ ప్రకటించకుండా తమ గ్రామంలో ఎలా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారని సమాచారం. కాగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని సమాచారంతో రైతులు అక్కడికి చేరుకొని కేంద్రం ప్రారంభం కోసం ఎదురు చూశారు. గ్రామ పార్టీ నాయకుడి అభ్యంతరం మేరకు బొట్లవనపర్తి గ్రామానికి సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ ధర్మారం చైర్మన్ రూప్ల నాయక్ వెళ్లలేదు. రైతులు వరి ధాన్యం విక్రయించి ప్రయోజనం పొందడానికి ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఓ పార్టీ నాయకుడు అభ్యంతరం చెబితే కేంద్రాన్ని ప్రారంభించకుండా ఎలా ఉంటారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆ రాజకీయ పార్టీ నాయకుడు ముఖ్యమా లేక తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవడం ముఖ్యం కాదా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం విషయంలో కొందరు రాజకీయాలు చేసి అడ్డు తగలడం సరైన కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణా౦ టిప్పర్ పట్టివేత

**- ఇద్దరు రిమాండ్**

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్ హెచ్చరికలు జారీ**

**బోయినిపల్లి/ వేములవాడ, నవంబర్ 02 (ప్రజా జ్యోతి)**




రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి పోలీసులు అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకున్నారు. ఆదివారం ఉదయం విలాసాగర్ గ్రామ కుర్మ సంఘం భవనం సమీపంలో %ూా-02-ఖూ%-5496 నంబరు గల టిప్పర్ లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్ ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఆ టిప్పర్ డ్రైవర్ దురిశేటి శ్రీనివాస్ (28), కరీంనగర్ జిల్లాకు చెందినవాడు. టిప్పర్ యజమాని అవుదారి రవీందర్ (47) ఇసుక రవాణా చేయమని ఆదేశించినట్టు తేలింది. ఈ ఇద్దరిపై చట్టపరమైన కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపినట్టు బోయినిపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూఅలాగే ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం

## గూడెం గ్రామంలో రైతులు ఆవేదన

**ముస్తాబాద్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం అకాల వర్షంతో రైతన్నల ధాన్యం వర్షానికి తడినాయి శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వడ్లు కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయయి తడిసి ముద్దయినవి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, అకాల వర్షంతో ధాన్యం పూర్తిగా తడిసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నష్టపోయిన ధాన్యాన్ని నష్టపరిహారం చెల్లించాలని కోరారు, అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**ఇల్లందకుంట, నవంబర్02 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు రిసెప్షన్ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తుర్పాటి రాజు హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి ప్రభాకర్, పున్నం చందర్ రెడ్డి, మట్ట పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరు ప్రచారంలో విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,నవంబర్ 02 (ప్రజా జ్యోతి)**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని బంజారా నగర్, ఆనంద్ నగర్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వర్షా,మాజీ ఎంఎల్సీ రాములు నాయక్ గాలతో కలిసి ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు..ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్,రాములు నాయక్ తో కలిసి సరదాగా చాయ్ పెట్టి, దోశెలు వేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ ఆది పిలుపునిచ్చారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### కొలనూరు గ్రామస్తుల నిరసన

**కోనరావుపేటబీ నవంబర్.2(ప్రజా జ్యోతి)**



జిల్లా కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న కొలనూరు - చిన్న బోనాల లింకు రోడ్డు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోలనూరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వర్షం పడ్డ ప్రతిసారి రోడ్డంతా బురద మయమై గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు గుండా కోనరావుపేట మండల ప్రజలు నిత్యం ఎంతోమంది జిల్లా కేంద్రానికి ప్రయాణిస్తుంటారు. పాలకులు స్పందించి నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. తారు రోడ్డు నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు దూర భారం తగ్గుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలగం అరవింద్ రావు, బొడ్డు స్వామి మెరుగు ప్రశాంత్, మెరుగు శ్రీనివాస్, పండిత్, కరుణాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

**కోనరావుపేట:**
**నవంబర్.2(ప్రజా జ్యోతి)**



యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీతో పాటు కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రీడల పై దృష్టి సారించి అంతర్జాతీయ స్థాయి కి ఆడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్, శ్రీకాంత్ గౌడ్, కడార్ల వికాస్, జెట్టి విజయ్ అభిషేక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన బీజేపీ నాయకులు



**జమ్మికుంట, నవంబర్02 ( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నూతల శ్రీనివాస్ ని ఆదివారం జమ్మికుంట లో అతని స్వగృహంలో బిజెపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ నుతాల శ్రీనివాస్ న్యాయ వృత్తిలో తనను నమ్ముకొని న్యాయం కోసం వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం వైపు కొట్లాడుతాడనే మంచి పేరున్న వ్యక్తి అని బీజేపీ నాయకులు కొనియాడారు. చదువుకునే రోజుల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో వివిధ బాధ్యతల్లో పనిచేసి విద్యార్థుల సమస్యల కోసం ఉద్యమించాడని,బీజేపీలో కూడా అనేక బాధ్యతలు నిర్వర్తించి పార్టీ పటిష్టతకు కృషి చేశాడని బిజెపి నాయకులు అన్నారు.. జమ్మికుంట పట్టణంలో నూతన కోర్టు ఆవశ్యకత ఉందని, అతని నాయకత్వంలో అది కూడా నెరవేరుతుందనే ఆశాభావాన్ని బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మల్లేష్ జీడి,బీజేపీ నాయకులు కోరే రవీందర్,కొమ్ము అశోక్,మేక సుధాకర్ రెడ్డి,గండికోట సమ్మయ్య, తూడి రవిచందర్ రెడ్డి,మోడెమ్ రాజు,బల్సుకూరి రాజేష్,కొండ్లే నగేష్ మురికి మహేష్,పొడిటి అనిల్,ఒద్దారపు ప్రవీణ్,ముకుంద సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి జ్యోతులతో కాంతులీనుతున్న వేములవాడ రాజన్న క్షేత్రం

## వేములవాడలో ఘనంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**వేములవాడ, నవంబర్ 02 (ప్రజా జ్యోతి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ మార్గదర్శకత్వంలో అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి.దీపోత్సవం లో భాగంగా ఆదివారం 12వ రోజు సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారిని ఆరాధించారు.సేవా సమితి సభ్యులు ఆలయ ప్రాంగణం భక్తి రసమయంగా మారేలా భజనలు,కీర్తనలతో భక్తులను అలరించారు.కార్తీక మాసం ముగిసే వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ



సందర్భంగా పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగులు వాయనం, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి చిత్రపటాలను అందజేసి ఆశీర్వదించారు.

# అమ్మ హస్పిటల్ లో ఎండోక్రైనాలజీస్ట్ వైద్య సేవలు

**జమ్మికుంట,నవంబర్02 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని అమ్మ హాస్పిటల్ లో ఎండోక్రైనాలజీస్ట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ బొజ్జం సంతోష్ రెడ్డి తెలిపారు.. ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనే మొట్ట మొదటిసారిగా ఎండోక్రైనాలజీస్ట్ షుగర్, థైరాయిడ్, హార్మోన్స్ సమస్యలకి హైదరాబాద్ నుండి డాక్టర్ ఒరుగంటి రఘుపతి ప్రతి ఆదివారం రోజు వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కరీంనగర్, హనుమకొండ, హైదరాబాద్ లాటి సూదురు ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా



ఉస్మానియా హైదరాబాద్ డాక్టర్స్ చేత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సౌకర్యాన్ని ప్రతి 1వ, 3వ ఆదివారం వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని జమ్మికుంట పరిసర ప్రజలు సద్వినియోగ పర్చుకోవాల్సిందిగా కోరారు. దీనితో పాటు గత కొన్ని నెలలుగా అమ్మ హాస్పిటల్ లో గుండె వైద్య నిపుణులు డాక్టర్ భగీరాత్ చే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని ప్రతి ఆదివారం హనుమకొండ నుండి వస్తారని తెలిపారు..

# పురుడు పోసిన 108 సిబ్బంది తల్లి, బిడ్డ క్షేమం

**రామగిరి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :**
పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ కి 108 సిబ్బంది డెలివరీ నిర్వహించి తల్లి బిడ్డను రక్షించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల మౌనిక (28)కి అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించారు. నొప్పులు తీవ్రమవడంతో, 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి ఇంట్లోనే డెలివరీ నిర్వహించారు. ఆమె ఆరోగ్యవంతమైన ఆడబిడ్డకు



జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలకు ప్రాథమిక చికిత్స అందించి, పెద్దపల్లి మాతా%-%శిశు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. సమయానికి స్పందించి సేవలందించిన 108 సిబ్బంది నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్‌లను మాతా%-%శిశు ఆరోగ్య వైద్యులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

# సూర్య దేవాలయంలో ద్వాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ



జగిత్యాల టౌన్, నవంబర్ 02,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో 2025 నవంబర్ 02 ఆదివారం (భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారుసూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం,విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని భక్తులలో విశ్వాసం ఉంది ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి,స్వాతి,చెన్నూరి శ్రీధర్ సరోజన,జోగ రమేష్ లత, ప్రవీణ్,తోట ప్రసాద్ గంగాధర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 02 ప్రజాజ్యోతి
కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరిశీలించారు. కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, మెట్లుపల్లి మండలంలోని వేంపేట, మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, గ్రామాలలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. చిట్టాపూర్ గ్రామంలో చెరుకు పంటను పరిశీలించారు. అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసివేసిందని దానివల్ల ఈరోజు రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతారని వారు అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు. రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదని జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు. పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు నాయని సురేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ నాయకులు అంతడపుల నరసయ్య,కొత్తపెల్లి రాజారెడ్డి, యిట్టేది శంకర్,డబ్బా రాజేష్, చిట్టిబాబు, షేక్ మహ్మద్, ఆయా గ్రామాలలోని రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## జిల్లాలోని డిసిసి అధ్యక్షులుగా

# బీసీలకు పెద్దపీట వేయాలి

### జెట్టి నరేంద్ర బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



మెట్ పల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి:
ప్రస్తుతం కొన సాగుతున్న డిసిసి నియామ కాలులో 50% బీసీలకు అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని బిసి విద్యార్థి జగిత్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర కాంగ్రెస్ పార్టీని కోరారు. సామాజిక న్యాయ సాధన కోసం గత నెలలో 18న జరిగిన బంద్ కు కాంగ్రెస్ కలిసి రావడం రాష్ట్రంలో అధికారంలో ఉంది మరి కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బంద్ కు మద్దతు తెలపడం జరిగింది ఇదే తరుణంలో న్యాయస్థానాలతో సంబంధం లేని పార్టీ పదవులను అధికారిక పదవుల బీసీలకు అప్పజెప్పడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ముక్తార్, రవి, కార్తీక్, ఈశ్వర్,సురేష్,త్యాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసి కల్యాణం



జగిత్యాల టౌన్, నవంబర్02, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని, కార్తీక దామోదర తులసి, శ్రీకృష్ణ కళ్యాణం, మహోత్సవాన్ని 2025 నవంబర్ 02 ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు ఎంతో పవిత్రమైనదిగా భావించి మహిళలు భక్తులు ,దంపతులు వేద పండితులకు సాలగ్రామ దానం, కుష్మా%శీ%డ దానం, దీపదానం, వత్తులు వెలిగించి కార్యక్రమాన్ని జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు స్వామివారి ప్రసాదంగా అన్నప్రసాదాన్ని విందు భోజనంగా అందించారు. బ్రాహ్మణులందరికీ విందు భోజనం, వడ్డించారు. ఈ మహా అన్నప్రసా దంలో దాదాపు 500 మంది పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు, బాసెట్టి లవకుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,కమిటీ సభ్యులు ఆలయ ఈవో ఎస్. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలవాలిన వరి పంట రైతన్న కంట కన్నీరు

### పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించండి సారు



కోనరావుపేట: నవంబర్.2(ప్రజా జ్యోతి)
ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి మొంథా తుఫాన్ రైతులను నిండా ముంచింది. కోనరావుపేట మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో కోతకొచ్చిన పంటలన్నీ నేలవాలి జలమయమయ్యాయి. దీంతో చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కాసారపు హన్మండ్లు అనే రైతు 6 ఎకరాల్లో వరి పంటను సాగు చేశాడు. మొంథా తుఫాన్ వల్ల 2 ఎకరాల్లో వరి పంట నేలవాలి నీటిలో మునిగింది. దీంతో మరో మూడెకరాల పంట నుండి నిత్యం వరద నీరు ప్రవహిస్తుందన్నారు. దీంతో పంట దిగుబడి రాక తీవ్ర నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ (యూ-14)పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థిని ఎంపిక



జగిత్యాల టౌన్,నవంబర్02, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 7 వ తరగతి అర్ఫా ఫిర్దౌస్ గోదావరి ఖని లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం క్రీడా మైదానం లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నవంబర్ 03 తేదీ నుండి 05 తేదీ వరకు వికారాబాద్ జిల్లా లోని బ్లాక్ స్టేడియం జరిగే 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ (యూ-14)పోటీలకు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిని అర్ఫా ఫిర్దౌస్ నీ అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్, నవంబర్ 02,ప్రజాజ్యోతి
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 20 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్,నాయకులు అడ్వకేట్ శ్రీరాములు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,సత్తి రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి,మాజీ కౌన్సిలర్ క్యాదసు నవీన్,చంద్ర మౌళి,తిరుపతి గౌడ్ ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వాఖ్యలపై భాజపా నిరసన



**కథలాపూర్, నవంబర్ 2(ప్రజాజ్యోతి):**
ఆపరేషన్ సింధూర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కథలాపూర్ బీజేపీ శాఖ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పటాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కథలాపూర్ బస్టాండు సమీపంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సద్మర్భంగా మండలాధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ రక్షణ దళాలపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి ఎన్నికల ప్రచారంలో అలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. గాందారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్, రాజం, శివ, నరేందర్, ప్రవీణ్, శ్రీధర్, అనీల్, కిషోర్, శ్రీకర్, రాజేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



**కోరుట్ల నవంబర్ 02 ప్రజాజ్యోతి**
కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన స్వామివారి కల్యాణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, చిట్టిబాబు, డబ్బా రాజేష్, తదితరులు ఉన్నారు

## డిపోలో విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ

**మెట్ పల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి :**



టి ఎస్ ఆర్ టిసి మెట్ పల్లి డిపోలో ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27వ తేదీ నుండి నవంబర్ 2 తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో భాగంగా ఆదివారం మెట్పల్లి డిపో ఆవరణలో ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి ఆదేశానుసారం డిపో సిబ్బందితో డిపో మేనేజర్ దేవరాజు అధ్యక్షతన విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు.మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి నిజాయితీ, నిబద్ధత కలిగి సంస్కృతిని పెంపొందిస్తామని, ఏలాంటి లంచాలు స్వీకరించమని, పారదర్శకత బాధ్యత, న్యాయ సమానత ఆధారంగా మంచి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని. ఏదైనా అవినీతి సంఘటన తెలిసినప్పుడు దాని సంబంధించిన అధికారికి సంస్థకు నివేదిస్తామని. ఆర్టీసీ సిబ్బంది చే ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ దేవరాజు ఎస్ టి ఐ. ప్రమీల, హెడ్ కానిస్టేబుల్ ముజీబ్, శంకర్ రెడ్డి రమేష్, సాయి,చరణ్ వేణు అన్ని విభాగాల సిబ్బంది అధిక సంఖ్యలో కార్య క్రమంలో పాల్గొన్నారు.

# గ్రామసేవకై కదిలిన వల్లంపల్లి మన ఊరు యువత

**మేడిపల్లి నవంబర్ 02 ( ప్రజా జ్యోతి)**




వర్షాలతో పూర్తిగా గుంతలమయం అయి ఉన్న వల్లంపల్లి గ్రామంలోని బైపాస్ రోడ్ మరమ్మతుల పనులు కార్యక్రమం మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్ళడానికి పడుతున్న ఇబ్బందులను గమనించి మన ఊరు యువత ఆలోచన చేసి సమస్యకు పరిష్కారంగా కంకర మిక్స్ తో చదును చేసి గుంతలు లేకుండా చేయడం జరిగింది.మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మా టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో మన ఊరు ఫౌండేషన్ టీమ్ ఎప్పటికీ ముందుంటుంది అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల స్ఫూర్తిగా యువత సమాజ అభివృద్ధికి ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మన ఊరు ఫౌండేషన్ టీమ్ సభ్యులు వెల్మ శ్రవణ్ రెడ్డి, సట్ట భూమేష్, వేములవాడ గణేష్, కొడిమ్యాల శ్రీపాల్, పి పవన్, మసుల నవదీప్, నవీన్, కోటే మహిపాల్, కట్కం రాకేష్, సోలంకి లల్లూ తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన మన ఊరు ఫౌండేషన్ టీమ్కు ఘనమైన అభినందనలు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనమగా క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు



**జగిత్యాల టౌన్,నవంబర్02, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణము లోని పూరనిపేట లో కోలువై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో ఘనంగా క్షీరాబ్ధి,చిలుక ద్వాదశి వేడుకలను ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు శ్రీ అరూట్ల పూర్ణచంద్ర చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఆలయ అర్చకులు చిలుక ద్వాదశి విశిష్టత ను వివరిస్తూ కార్తీక శుద్ధ ద్వాదశి రోజున క్షీరాబ్ధి చిలుక ద్వాదశి అని అంటారు అని తెలిపారు.ఈ చిలుక ద్వాదశి ఆషాడ మాసంలో శుద్ధ ఏకాదశి రోజున క్షీరసాగరంలో శయనించిన శ్రీమన్నారాయణుడు ఈ కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రనుండి మేల్కొంటాడని అలా నిద్ర నుండి మేల్కొనిన మరుసటి రోజే క్షీరాబ్ధి ఏకాదశి పర్వదినంగా భక్తులు పండుగను జరుపుకుంటారు అని అన్నారు ఈ కార్తీక శుద్ధ ఏకాదశినే ఉత్థాన ఏకాదశి ద్వాదశని ఉత్థాన ద్వాదశి అంటారు. కార్తీక శుద్ధ ద్వాదశీ వ్రతం విష్ణువుకు చాలా ఇష్టమైన వ్రతం పురాణ కథల ప్రకారం కృతయుగంలో దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగర మదనాన్ని కార్తీక శుద్ధ ద్వాదశి నాడు చేసిన రోజు కనుకే క్షీరాబ్ధి ద్వాదశి అని పిలుస్తారు.అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలికారు కనుక దీనిని చిలుక ద్వాదశి అని కూడా అంటారు అలాగే అమృతం కోసం సాగరాన్ని మధించారు గనుక మధన ద్వాదశి అని వాడుకలో ఉంది శ్రీమహావిష్ణువు శ్రీలక్ష్మీ సమేతంగా బ్రహ్మ, ఇంద్రాది దేవతలతో కలసి బృందావనానికి వెళ్ళారు అంటారు అందుకే ఈ రోజుని బృందావని ద్వాదశి అని కుడా అంటారు.బృందా విష్ణువుల వివాహము (గాంధర్వ వివాహము) జరిగి బృంద తులసి చెట్టు గాను, విష్ణువు సాలగ్రామం (శిలగా)గా ఒకరిని ఒకరు శపించుకున్న రోజు గనుక బృంద ద్వాదశి అని కూడా అంటారు.క్షీరసాగర మధనము లో జన్మించిన లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువుదేవ దానవ సమక్షములోవివాహమాడుతాడు .చాతుర్మాస్య వ్రతం ఆచరించిన సాధకులు కార్తీక శుద్ధ ద్వాదశిరోజు వ్రత సమాప్తి చేయడం ఆచారంగా వస్తోంది. ఈ ద్వాదశి రోజదీపదానం చేయాలి.ఒక దీపాన్ని దానం చేస్తే ఉప పాతకములు నశిస్తాయి,పది దీపాల్ని దానం చేస్తే మహా పాతకాలు నశిస్తాయి,వంద దీపాలు దానం చేస్తే శివ సాన్నిధ్యం లభిస్తుంది అలాగే వందకి పై గా దానం చేస్తే స్వర్గాదిపత్యం లభిస్తుంది అని వివరించారు ఈ రోజు దీప దర్శనం లభిస్తేనే ఆయుర్దాయం, బుద్ధిబలం, దైర్యం, సంపద, కలుగుతాయి. ఈ రోజు స్నానసంధ్యలు చేసాక, వివిధ వేదమంత్రాలతో గాని, పురుష సూక్తం చేత గాని శ్రద్ధ గా మహావిష్ణువును పూజించితే అనుకున్న కోరికలు నెరవేరుతాయి అని వివరించారు తదుపరి చిలుక ద్వాదశి పూజ ను వివరిస్తూచిలుకు ద్వాదశి తులసి పూజ దేవుడు ఏ తప్పు చేసిన అది సమాజ శ్రేయస్సు కొరకే అని భావించే మన భారత సంస్కృతిలో తప్పులు చేసిన రోజులు కూడా పవిత్ర దినాలే పండగలే కార్తీక శుద్ధ ద్వాదశిని చిలుకు ద్వాదశి అనీ వ్యవహరిస్తారు. గృహిణులు నేడు క్షీరాబ్ధి శయన వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు ద్వాదశిరోజు తులసి బృందావనానికి వస్తాడని ప్రతీతి. క్షీరాబ్ధిశయన వ్రతంలో తులసినీ, విష్ణువునూ పూజించి దీపారాధన చేయాలి అలాగేసూర్యాస్తమయం అనంతరం స్త్రీలు తులసి బృందంపై శ్రీవిష్ణువు పటాన్నిగానీ, విగ్రహాన్నిగానీ ఉంచి ఆచరించే వ్రతం వల్ల ఐదోతనం ప్రాప్తించి సుఖసంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు భారతీయ సంప్రదాయంలో తులసికి అధిక ప్రాధాన్యముంది దేవతార్చనకు తులసి దళం అతి శ్రేష్ఠం తులసి మొక్క శ్రీమహావిష్ణువుకు ప్రీతికరమైంది నువ్వుల్లో నూనెలాగా, పెరుగులో వెన్నలా, ప్రవాహంలో నీటిలాగా, ఇంధనంలో అగ్నిలాగా శ్రీమహావిష్ణువు తులసి మొక్కలో నిగూఢంగా ఉంటాడని బ్రహ్మోపనిషత్తు తెలుపుతోంది.తులసి సాక్షాత్తు లక్ష్మీదేవి అవతారం చిలుకు ద్వాదశి రోజు తులసికోట వద్ద కర్ర పాతి ఆకాశదీపం వెలిగించాలని శాస్త్రం తెలుపుతోంది. ఆరోగ్యదృష్ట్యా తులసి అత్యంత హితమైంది ఈ మొక్క అతిపెద్దమానుగా ఎదగదు. మూడడుగులు ఎదిగే చిన్న పొద ఇది రెండుకన్నా ఎక్కువ ఆకులు చేరివున్నవాటిని తులసి దళాలు అంటారు. వాటిని నీటిలో ఉంచి తీర్థంగాన్కైనా, నేరుగాన్కైనా వినియోగిస్తే శరీరంలోని జలుబుకారక రుగ్మతలు తొలగి చర్మసౌందర్యం ఇనుమడిస్తుంది. చిలుకు ద్వాదశి రోజు తులసిని దేవతగా భావించి పూజిస్తారు. కార్తీక శుద్ధ ద్వాదశి మొదలు, పౌర్ణమి వరకు తులసి కళ్యాణం జరపాలి దశావతారాల్లోని శ్రీకృష్ణావతారంలో తులసికీ, శ్రీకృష్ణునికీ కార్తీక ద్వాదశి నాడు వివాహం జరిగిందని పురాణ కథనం. తులసి కళ్యాణానికి దేవ దీపావళి అనీ పేరు. దీపావళి నాటిలాగా కార్తీక శుద్ధ ద్వాదశి నాడు ఇంటినిండా దీపాలు ప్రమిదల్లో వెలిగిస్తారు.శ్రీకృష్ణుడు సర్వదా తన సొత్తుగా భావిస్తూ గర్వపడిన సత్యభామతో నారదుడు ఆచరింప జేసిన వ్రత తెలిసిందే. తులసి దళాల బరువుకు మాత్రమే శ్రీకృష్ణుడు తూగి సత్యభామకు గర్వభంగం కలిగిన రసవత్తరమైన కథ మరిచిపోలేనిది. కార్తీక శుద్ధ ద్వాదశి రోజు ఉసిరికాయలతో కూడిన కొమ్మను తులసితో కలిపి పూజించి దీపారాధన చేయడం వలన పుణ్యం లభిస్తుంది అని భక్తులకు వివరించారు ఇలా చేయడం పురాతన కాలము నుండి ఆచారంగా వస్తుంది అని తెలిపారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ఆటోమొబైల్ యూనియన్ సభ్యులు

**జగిత్యాల టౌన్, నవంబర్02, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణ ఆటోమొబైల్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే



డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ , మాజీ అధ్యక్షులు ప్రభాకర్ ,చారి,అజీజ్, శివ, కిషోర్ ,దేవయ్య,ఎండి రజియొద్దీన్, సీఏచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రెండవ రోజు కొనసాగిన బీసీ రిజర్వేషన్ల రిలే నిరాహార దీక్ష

## వివిధ రాజకీయ పార్టీల మద్దతు



**పెగడపెల్లి నవంబర్ 2** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన బీసీ రిజర్వేషన్ల సాధన కొరకై రిలే నిరాహార దీక్ష ఈ దీక్షకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఈ ఉద్యమం ఆగదని ఈ బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను నైన్త్ షెడ్యూల్లో చర్చి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గర్వంద శేఖర్ గౌడ్ సలహాదారు చిందం తిరుపతి ముల్క రాజేశం కోశాధికారి గంగుల కొమురెల్లి ఉపాధ్యక్షులు చెట్ల రాజు గొల్లపల్లి రామచంద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి నాయకులు కడారి తిరుపతి పూసల తిరుపతి మందపల్లి అంజయ్య బొడ్డు రమేష్ చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ కొండ రాములు గౌడ్ టిఆర్ఎస్ నాయకులు సాయి ని రవీందర్ రాజశేఖర్ గౌడ్ ఇరుగు రాల అజయ్ పెద్ది బీరయ్య పలుమార్ అంజయ్య కూన కుమార్ పిట్టల కరుణాకర్ గురుజల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

## బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్



**రామడుగు నవంబర్ 2**

భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధుర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని,ఒక బాధ్యత గల పదవిలో ఉండి కేంద్ర బలగాలను అవమంచిడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో తెలపాలని వారు అన్నారు.ప్రపంచ దేశాలు మెచ్చుకుంటే,ఐక్య రాజ్య సమితి లో పాకిస్థాన్ బతిలాడుకుంటే ఆపరేషన్ సింధుర్ గౌరవ కేంద్రంలో ని నరేంద్రమోదీ అపారని,అటువంటి విధానాలను,కేంద్ర బలగాలను అవమంచిడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద దేశద్రోహం కేసు నమోదు చేయాలని వారు కోరారు.అర్మీ బలగాలకు,కేంద్ర ప్రభుత్వనికి,దేశ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ళ శ్రీకాంత్ గౌడ్,యువ మోర్చా మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్,సీనియర్ నాయకులు కట్ట రవీందర్,బద్దం లక్ష్మారెడ్డి,మాదం శివ,బొజ్జ తిరుపతి,శేవెళ్ల అక్షయ్,సూదగోని మహేష్ గౌడ్,మామిడిపెల్లి రమేష్, మండల ఐటి సెల్ కో కన్వీనర్ మూల వంశీ,చేనేత సెల్ కన్వీనర్ వేముల రమేష్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉత్తేమ్ కనుకరాజు,దైవల తిరుపతి గౌడ్,బుర్ర శ్రీధర్,మడికంటి శేఖర్,భూస మధు,ఉత్తేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల పరిహారం ఇవ్వాలి - బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగధర్

జగిత్యాల: ఇటీవల మెంథా తుఫాను ప్రభావంతో భారీగా పంటలు నష్టపోగ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ ఆదివారం అన్నారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గంగాధర్ మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆగస్టు నెలలో 230 ఎకరాలు పంటలు నీట మునిగినట్టు పరిశీలించి నివేదిక ఉన్నత అధికారులకు పంపారని, మెంతా తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల క్రితం వరకు నష్టపరిహారం అంచడమేగా దాదాపు వేయ్యి ఎకరాలు నష్టపరిహారం జరిగినట్లు అధికారులు ఉన్నతాధికారులకు పంపగా ప్రభుత్వం ప్రతిపాదనలు మాత్రమే చేస్తుందని,నష్ట పరిహారం ఇవ్వడం లేదని వెంటనే నష్టపోయిన ప్రతి రైతుకు రూపాయలు ఎకరానికి 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ఎల్లంకి తశ్విక్ జన్మదిన వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈవో అజారోద్దీన్

**కోరుట్ల నవంబర్ 02 ప్రజాజ్యోతి**





కోరుట్ల పట్టణంలో కావేరి గార్డెన్ లో ఎల్లంకి శ్రీనివాస్ మనువడు ఎల్లంకి తశ్విక్ ఒకటవ జన్మదిన వేడుకలు కావేరి గార్డెన్ లో జరగాక ఆ వేడుకలు పాల్గొన్న ఐకాన్ ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజారోద్దీన్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు ఎల్లంకి రమేష్,ఎల్లంకి శివ, ఇర్ఫాన్ ముస్తఫా,అక్బర్,ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో మరోసారి దొంగతనం

## వంద రోజుల్లో రెండోసారి ఘటన

**మేడిపల్లి నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పైన ఉన్న పాన్ షాపులో శనివారం అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. తెలియని దొంగలు షాపు తలుపులు బలవంతంగా తెరిచి లోపల ఉన్న వస్తువులను అపహరించారు. ఈ ఘటనతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు.షాపు యజమాని ఎండీ ఖమారుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం, మూడు నెలల క్రితం కూడా ఇదే షాపులో దొంగతనం జరిగి సుమారు ?30,000 వరకు నష్టం వాటిల్లిందని, ఇప్పుడు మళ్లీ అదే షాపును దొంగలు టార్గెట్ చేశారని చెప్పారు.దాదాపుగా 20 వేలవిలువ గల వస్తువులు పోయినట్లు యజమాని తెలిపారు. వరుసగా దొంగతనాలు జరగడం స్థానిక వ్యాపార వర్గాల్లో భయాందోళన కలిగించింది.మండల కేంద్రంలో సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉండటం వల్ల దొంగలను గుర్తించడం కష్టంగా మారింది. పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని స్థానికులు అధికారుల ను కోరుతున్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా.రఘు



**మెట్ పల్లి నవంబర్ 02 ప్రజాజ్యోతి**

మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. చిట్నేని రఘు జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గుండ్ల పోచంపల్లి లో ఆరోగ్య భారత్ (ఏబీ) ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వైద్యులు చిట్నేని రఘును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కాలంలో పేద ప్రజలకు కూడా తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు డా. రఘు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వారు అందిస్తున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ సేవలను సైతం కొనియాడారు. పేద ప్రజలకు సాయం చేయడానికి వైద్యులు చిట్నేని రఘు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు.డా.రఘు వైద్య సేవలతోపాటు సామాజిక సేవలను సైతం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.